# జల్సా సాలానా (వార్షిక సభ) ఇంగ్లాండ్ 2023 గురించి దైవానుగ్రహముల విశ్వాసభరిత ప్రస్తావన

**హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 04.08.2023 తేదీన - మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్, టిల్‌ఫోర్డ్, లండన్, ఇంగ్లాండ్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము**

أَشۡهَدُ أَنۡ لَّآ إِلٰهَ إِلَّا اللّٰهُ وَحۡدَهٗ لَا شَرِيۡكَ لَهٗ وَأَشۡهَدُ أَنَّ مُحَمَّدًا عَبۡدُهٗ وَرَسُوۡلُهٗ۔ أَمَّا بَعۡدُ فَأَعُوۡذُ بِاللّٰهِ مِنَ الشَّيۡطٰنِ الرَّجِيۡمِ○ بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ○ اَلۡحَمۡدُ لِلّٰهِ رَبِّ الۡعٰلَمِيۡنَ○ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ○ مٰلِكِ يَوۡمِ الدِّيۡنِ○ اِيَّاكَ نَعۡبُدُ وَاِيَّاكَ نَسۡتَعِيۡنُ○ اِهۡدِنَا الصِّرَاطَ الۡمُسۡتَقِيۡمَ○ صِرَاطَ الَّذِيۡنَ اَنۡعَمۡتَ عَلَيۡهِمۡ غَيۡرِ الۡمَغۡضُوۡبِ عَلَيۡهِمۡ وَلَا الضَّآلِّيۡنَ○

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ఉపదేశించిరి.

అల్‌హందులిల్లాహ్! అల్లాహ్ తఆలా కృపానుసారము గత శుక్రవారము నుండి ఆదివారము వరకు ఇంగ్లాండ్ అహ్మదియ్య జమాఅత్ వార్షిక సభ విజయవంతంగా నిర్వహించబడెను. గత సంవత్సరం కంటే ఎక్కువ మంది ఈ సంవత్సరం హాజరైనారు. ఇందుకు మనము అల్లాహ్ తఆలాకు ఎంత కృతజ్ఞత తెలిపినా తక్కువే అగును. మన సభను అనన్య శుభములతో పూరించి అల్లాహ్ తఆలా మనపై చాలా పెద్ద ఉపకారము చేసెను.

మనమెంతో బలహీనులము, మన పనులన్ని అల్లాహ్ తఆలా శుభముతో నెరవేరుతాయి. మీరు అల్లాహ్ తఆలా వరములను గణించదలచినచో మీరు గణించలేరనే అల్లాహ్ తఆలా ఆదేశమును అహ్మదియ్య జమాఅత్ ప్రతి రోజు తిలకిస్తుంది.

కావున కృతజ్ఞత తెలుపుట మన కర్తవ్యము. అల్లాహ్ తఆలా అనుగ్రహముల వలన అతని ఆస్థానములో మోకరిల్లుట మన బాధ్యత. మనము మన ఈ బాధ్యతను నెరవేర్చినంత వరకు మన అడుగులు ముందుకే పడును. ఇన్ షాఅల్లాహ్. కనుక నిర్వహకులు, జల్సాలో పాల్గొన్న సభికులందరు అల్లాహ్ తఆలాకు కృతజ్ఞత తెలుప వలెను.

ఇప్పుడు నేను సేవకులకు కూడ కృతజ్ఞతలు తెలుపదలచితిని. సేవకులందరు ఎంతో అద్భుత రీతిలో తమ విధులను నెరవేర్చినారు. చిరునవ్వుతో అసాధారణంగా తమ కర్తవ్యములను నిర్వహించారు. భోజన ఏర్పాట్లలో మహిళల తరపున ఫిర్యాదులు వచ్చేవి. ఈ సారి ఆ ఫిర్యాదులు దాదాపు శూన్యమే. ఇదే విధంగా ట్రాఫిక్, వంటలు, రోటీ ప్లాంట్, సెక్యూరిటీ, పరిశుభ్రత, అన్నింటిని మించి ఎమ్.టి.ఏ. ఈసారి ఒక క్రొత్త తరహాలో జల్సాతో మొత్తం ప్రపంచమును జోడించెను. నేను పేరు ప్రస్తాంచినను ప్రస్తావించకున్నను అన్ని శాఖలకు కృతజ్ఞతలు తెలుపుతున్నాను.

బయటి నుండి వచ్చిన అతిథులు జల్సా గురించి వ్యక్తపరచిన కొందరి అభిప్రాయాలను ఇప్పుడు ప్రవేశపెట్టుతాను.

బుర్కినాఫాసుకు చెందిన కంటి వ్యాధుల ప్రముఖ నిపుణులు ఇట్లు అభిప్రాయపడిరి. వేలాది మంది సంయుక్తంగా ఒకే ఉద్దేశము కొరకు ఒక చోట, ఒక ధార్మిక నాయకుని చుట్టు సమావేశమగుట, ఇంత పటిష్ట, విస్తృత ఏర్పాట్లు నా కొరకు ఆశ్చర్యకరంగా ఉండెను.

ప్రముఖ అమెరికా న్యాయ విభాగ ప్రొఫెసర్ ఇట్లు అభిప్రాయపడిరి. నేను కూడ ప్రపంచవ్యాప్తంగా ఇటువంటి అనేక కార్యక్రమాలను నిర్వహించాను. ఇక్కడ సభికుల రిజిస్ట్రేషన్ కూడ జరుగుతుంది. కాని వార్షిక సభలో రిజిస్ట్రేషన్ దశలు ఎంత క్రమ బద్ధంగా జరుగుతున్నాయో ఆశ్చర్యకరమైన దృశ్యము కనిపిస్తుండెను.

బెలీజ్‌లోని ఒక నగర మేయర్ పాల్గొనిరి. వారిట్లు తెలిపిరి. నేను నా జీవితములో ఎన్నడు ఇంతటి శాంతియుత ప్రజలను చూడలేదు. ఇక్కడ నేను సందర్శించిన ఆధ్యాత్మిక, సోదరభావ వాతావరణము నా కొరకు ఎంతో ఆశ్చర్యకరంగా వున్నది.

ఇండోనేషియా ధార్మిక వ్యవహారముల మాజీ మంత్రి ఇట్లు అభిప్రాయపడిరి. మీ నినాదము ప్రేమించు అందరిని ద్వేషించకు ఎవ్వరిని అను విషయమును విమానాశ్రయము నుండి మొత్తం సభలో చూస్తున్నాను.

గేంబియా సమాచార మంత్రి కూడ సభలో పాల్గొన్నారు. వారిట్లు అభిప్రాయపడిరి. వార్షిక ఏర్పాట్లను చూసి నేను చాలా ప్రభావితమైనాను. ఇంత పెద్ద సమూహములో వివాదముల ఒక్క సంఘటన కూడ తమ దృష్టికి రాలేదు. తమ ఇమామ్ పట్ల జమాఅత్ సభ్యుల అభిమాన సంబంధమును ప్రపంచవాప్తంగా నేనెక్కడ చూడలేదు.

బ్రాజీల్ నుండి వచ్చిన ప్రతినిధి ఇట్లనిరి. 118 దేశముల నుండి వచ్చిన ప్రజలు సోదరభావముతో వుండుట ఇతరులకు సాధ్యము కాదు. ప్రజలందరు ఈ విధంగా సత్ప్రవర్తనలు, సోదరభావము, సంతోషము, గౌరవముతో కలిసి మెలిసి వుండుట నాకు చాలా నచ్చినది. అతిథుల ప్రయాణము కొరకు ఉత్తమ ఏర్పాట్లు చేయబడెను.

స్పెయిన్ బృందములో పాల్గొన్న ఒకరు వృత్తి రత్యా న్యాయనిపుణులు. వారిట్లు అభిప్రాయపడిరి. నేటి ఈ ఆధునిక కాలములో అహ్మదియ్య జమాఅత్ సంకల్పము, ధైర్యము, కృషికి ఆదర్శంగా నిలుస్తుంది.

ఇటలీకి చెందిన ఒక పాత్రికేయుడు ఇట్లు తెలిపిరి. సభ గురించి నేను ఇంతకు ముందు కూడ విన్నాను. కాని సభలో పాల్గొనుట ఒక అద్భుతమైన అనుభవముగా మిగిలినది. సభలో నేను చూసిన అన్నిటి కంటే ముఖ్యమైన విషయము నమాజ్.

సెనిగాల్‌లోని ఒక రీజన్ గవర్నర్ ఇట్లు అభిప్రాయపడిరి. నేను ఇటువంటి పరస్పర సోదరభావము

గల మరో ఉదాహరణను మరెక్కడ చూడలేదు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పంక్తులతో చాలా ప్రభావితమైనాను. సభలో ప్రతి వ్యక్తి ఇతరులకు ప్రాధాన్యతనిస్తుండెను.

కోలంబియాకు చెందిన ఒక అతిథి ఇట్లనిరి. ఇక్కడి శాంతియుత, సోదరభావ, ప్రేమ, వర్తమాన ఖలీఫా విజ్ఞానపూరిత ప్రసంగములను, జమాఅత్ సభ్యులను చూసి నేను చాలా ప్రభావితమైనాను.

చిలీ నుండి ముగ్గురు వ్యక్తులు హాజరైనారు. వీరొక క్రైస్తవ సంస్థ ప్రతినిధులుగా పాల్గొనిరి. వీరిలోని ఒకరు ఇట్లనిరి. వీరి జమాఅత్ ఒక శరీరము వలె నున్నది. వర్తమాన ఖలీఫా ఈ శరీరమునకు తల, మెదడుగా వుండగా ఇతర జమాఅత్ మొత్తం ఆ శరీర అవయవములుగా పరిగణించబడుతుంది. మెదడు నుండి సంజ్ఞ, సూచన రాగానే ఆ శరీరము కదులుతుంది.

ప్రచారము పొందుతున్న ఒక మిత్రులు స్పెయిన్ నుండి వచ్చినారు. ఈ సభలో నాకు రాజుల కంటే గొప్ప మర్యాదలు చేయబడెను. 40 వేల కంటే అధిక అతిథులకు అహ్మదీ సేవకులు సేవ చేయుట ఒక అద్భుతమే. నిశ్చయముగా ఈ సభ వలన నేను అల్లాహ్ తఆలాను పొందినాను.

కెనడా నుండి ఒక లోక్ సభ సభ్యులు ఇట్లు అభిప్రాయపడిరి. సభలో పాల్గొనుట నా కొరకు ఒక అద్భుతమైన విషయము. తమ మతము పట్ల విశ్వసనీయత, నిస్వార్ధముగా వ్యవహరించాలనే పాఠము ఈ సభ ద్వారా నాకు లభించినది.

టర్కీ నుండి కొందరు ప్రెస్ (ముద్రణాలయముల) యజమానులు వచ్చినారు. వారిలోని ఒక డైరెక్టర్ ఇట్లు తెలిపిరి. ఇంత గొప్ప సమూహమును మీరెంతో అనుభవముతో నిర్వహించుట నా కొరకు చాలా ఆశ్చర్యకరంగా వుండెను. వారింకా ఇట్లు తెలిపిరి. మరొక విషయమేమనగా సిగరేట్ త్రాగుతుండగా నేనెవ్వరిని చూడలేదు.

లటోయా నుండి ఒక సామాజిక మహిళా కార్యకర్త ఇట్లు అభిప్రాయడిరి. ఈ సభ ద్వారా ఇస్లాం గురించి తెలుసుకొనుటకు నాకు అవకాశము లభించినది. తిరిగి పోయిన తర్వాత నేను పవిత్ర ఖుర్ఆన్‌ను తప్పక పఠించెదను, నా విద్యను పెంచుకొనుటకు ప్రయత్నింతును.

కాంగో బ్రాజీల్ నుండి మన ముబల్లిఘ్ ఇట్లు వ్రాసిరి. ఒక క్రైస్తవ మిత్రుణ్ణి సభ కొరకు ఆహ్వానించబడెను. ముగింపు ఉపన్యాసమును విన్న తర్వాత వారిట్లు తెలిపిరి. ప్రపంచములోని ప్రతి ప్రభుత్వము ఈ బోధనను ఆచరించినచో ప్రపంచము నుండి పేదరికం పూర్తిగా మాయమైపోకున్నను కనీసం ప్రపంచములో ఒక్క వ్యక్తి కూడ రాత్రి ఆకలితో నిద్రించడు. ఇస్లాం ఖలీఫాలు ఏ విధంగా తమ పౌరులకు సేవలందించారో అలాగే నేటి నాయకులు కూడ సేవలందించినచో మన ప్రపంచము సైతం స్వర్గసీమగా మారిపోవును.

ఐస్‌ల్యాండ్ నుండి ఒక ప్రపంచ శాంతి కార్యకర్త ఇట్లు అభిప్రాయపడిరి. ఎంత మంది జమాఅత్ సభ్యులతో నేను కలిసినానో వారందరు మృదుస్వభావికులు, గంభీరకులు, సేవకు అందరు అనుక్షణం

సిద్ధంగా వున్నట్లు, గొప్ప అతిథులుగా పొందినాను. నివాసము కొరకు చాలా ఉత్తమ ఏర్పాట్లు చేయబడెను.

హేటీ నుండి జ్యుడీషనరి పోలీస్ ప్రతినిధి ఇట్లు అభిప్రాయపడిరి. నేనొక క్రైస్తవుణ్ణి అయినను అహ్మదియ్య ముస్లిం జమాఅత్ సభలో పాల్గొని ధర్మము గురించి చాలా తెలుసుకొను అవకాశము లభించినది.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. అల్లాహ్ తఆలా కృపానుసారము ఇంకా చాలా సంఘటనలు, అభిప్రాయములు, ప్రతిస్పందనలు అందినాయి. ఈ సభల ఫలితముగా అహ్మదీయుల జీవితములు అల్లాహ్ తఆలాతో సదా జోడించబడుగాక!

ఇదే విధంగా ఇతరులపై కూడ ఈ ప్రభావములు తాత్కాలికంగా కాక శాశ్వతంగా పడుగాక! తద్వారా వరుసగా వారికి గుణపాఠము కలుగుగాక!

మీడియా ద్వారా కూడ సభ కార్యక్రమాలు చూడబడెను, వినబడెను. ఆఫ్రికాలో 24 టీ.వీ. చానళ్లు నా ఉపన్యాసములన్నిటిని ప్రసారము చేసెను. తద్వారా 40 మిలియన్ల కంటే ఎక్కువ సభ్యులు ఆయా ప్రసంగాలను విన్నారు. పాత్రికేయుల కొరకు మీడియా సెంటర్లు నిర్మించబడెను. అక్కడ 23 మంది మీడియా ప్రతినిధులు, పాత్రికేయలు సభ కార్యక్రమాలను విన్నారు, తద్వారా ప్రతి రోజు వార్తలను సిద్ధము చేసి పంపారు.

మొత్తమ్మీద 72 మీడియా నివేదికలు సిద్ధము చేయబడెను, తద్వారా 50 మిలియన్ ప్రజలకు సందేశము అందినది. 41 వెబ్ సైట్లలో వార్తలు ప్రసారము చేయబడెను. సభ గురించి 15 వ్యాసములు పత్రికలలో ప్రచురించబడెను. వివిధ టీ.వీ. చానళ్లలో వార్తలు ప్రసారమైనవి. రేడియో స్టేషన్లలో 37 వార్తలు ప్రసారమైనవి.

సారాంశమేమనగా అల్లాహ్ తఆలా అన్ని విధాలా ఈ సభను శుభప్రదము చేసెను. ఎల్లప్పుడు వినయము, కృతజ్ఞత తెలుసు దాసులుగా వుంటూ తమను తాము మనము సంస్కరించుకొనుటకు అల్లాహ్ తఆలా అనుగ్రహించుగాక!

اَلْحَمْدُ لِلّٰهِ نَحْمَدُهٗ وَنَسْتَعِيْنُهٗ وَنَسْتَغْفِرُهٗ وَنُؤْمِنُ بِهٖ وَنَتَوَكَّلُ عَلَيْهِ - وَنَعُوْذُ بِاللّٰهِ مِنْ شُرُوْرِ اَنْفُسِنَا وَمِنْ سَيِّئَاتِ
اَعْمَالِنَا - مَنْ يَّهْدِهِ اللّٰهُ فَلَا مُضِلَّ لَهٗ وَمَنْ يُّضْلِلْهُ فَلَا هَادِيَ لَهٗ - وَنَشْهَدُ اَنْ لَّآ اِلٰهَ اِلَّا اللّٰهُ وَنَشْهَدُ اَنَّ مُحَمَّدًا عَبْدُهٗ
وَرَسُوْلُهٗ - عِبَادَ اللّٰهِ رَحِمَكُمُ اللّٰهُ! اِنَّ اللّٰهَ يَاْمُرُ بِالْعَدْلِ وَالْاِحْسَانِ وَاِيْتَآءِ ذِى الْقُرْبٰى وَيَنْهٰى عَنِ الْفَحْشَآءِ وَالْمُنْكَرِ
وَالْبَغْيِ - يَعِظُكُمْ لَعَلَّكُمْ تَذَكَّرُوْنَ - اُذْكُرُوا اللّٰهَ يَذْكُرْكُمْ وَادْعُوْهُ يَسْتَجِبْ لَكُمْ وَلَذِكْرُ اللّٰهِ اَكْبَرُ -

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Telugu Desk)*